# పిల్లలు, యువతలో ఎముక నొప్పి: ఎప్పుడు ఎక్స్-రే చేయించాలి?

Bone pain in children and teenagers: when to get an X-ray

| తెలుగు | ENGLISH |
| --- | --- |
| **ఈ లక్షణాలు ఉంటే వైద్యులను కలిసి ఎక్స్-రే చేయించండి** | **See a doctor and get an X-ray if there is** |
| కొన్ని వారాలుగా తగ్గని ఎముక లేదా కీలు నొప్పి | Bone or joint pain that has not settled for several weeks |
| రాత్రి నిద్రలో నుంచి లేపే నొప్పి, లేదా విశ్రాంతి తీసుకున్నా తగ్గని నొప్పి | Pain that wakes the child at night, or does not settle with rest |
| నొప్పి ఉన్న చోట గట్టి వాపు, లేదా కాలు ఈడ్చుకుంటూ కుంటుతూ నడవడం | A firm swelling at the painful spot, or limping |
| మోకాలు లేదా భుజం చుట్టూ నొప్పి — ఆటల్లో దెబ్బ తగిలిందని అనుకుంటున్నా సరే | Pain around the knee or shoulder, even if it is blamed on a knock during play |
| చిన్న దెబ్బకే ఎముక విరగడం | A bone that breaks after a minor knock |
| నడుము నొప్పితో పాటు కాళ్లలో బలం తగ్గడం, లేదా మూత్రం, మలం అదుపు తప్పడం — వెంటనే ఆసుపత్రికి రండి | Back pain with weak legs, or loss of control of urine or stool: come to hospital at once |

| తెలుగు | ENGLISH |
| --- | --- |
| **ఈ పొరపాట్లు చేయకండి** | **Please avoid these mistakes** |
| రాత్రి నిద్ర లేపే లేదా వారాల తరబడి ఉండే నొప్పిని “ఎదుగుదల నొప్పులు” అని వదిలేయకండి. | Do not dismiss pain that wakes the child at night or lasts for weeks as “growing pains”. |
| మొదటి ఎక్స్-రే బాగానే ఉన్నా నొప్పి కొనసాగితే, ఎం.ఆర్.ఐ. స్కాన్ అవసరం కావచ్చు. | If the first X-ray looks normal but the pain continues, an MRI scan may be needed. |
| ఎముక వాపును చీము పట్టడం లేదా క్షయ అని ముక్క పరీక్ష లేకుండా నిర్ణయించకండి; క్షయ మందులను ఊరికే మొదలుపెట్టకండి. | Do not decide that a bone swelling is infection or TB without a tissue test, and do not start TB medicines without proof. |
| స్కాన్లు, ముక్క పరీక్ష చేయకముందే ఎముకను గీకి శుభ్రం చేసే శస్త్రచికిత్స చేయించకండి. | Do not have the bone scraped out in an operation before scans and a biopsy are done. |

## తర్వాత ఏం జరుగుతుంది?

## What happens next?

| | |
|---|---|
| మొదట ఎముక మొత్తానికి ఎక్స్-రే; తర్వాత ఎం.ఆర్.ఐ.; ఊపిరితిత్తులకు సీటీ స్కాన్. | First an X-ray of the whole bone, then an MRI, and a CT scan of the lungs. |
| ముక్క పరీక్షను శస్త్రచికిత్స చేసే ఆసుపత్రిలోనే, లేదా వారితో కలిసి ప్లాన్ చేసి చేయాలి. | The biopsy should be done at the hospital that will operate, or planned together with it. |
| ఎముక క్యాన్సర్లకు శస్త్రచికిత్సకు ముందు, తర్వాత క్యాన్సర్ మందుల చికిత్స ఇస్తారు; చాలామందిలో కాలు లేదా చేయి తీయకుండా కాపాడవచ్చు. | Cancer medicines are given before and after the operation for bone cancers; in most patients the limb can be saved. |
| మందులు మొదలుపెట్టే ముందు, అబ్బాయిలకు వీర్యం భద్రపరచడం, అమ్మాయిలకు అండాశయ రక్షణ గురించి వైద్యులతో మాట్లాడండి. | Before the medicines start, talk to the doctors about storing sperm for boys and protecting the ovaries for girls. |

## గుర్తుంచుకోండి

## Remember

| | |
|---|---|
| పిల్లల్లో ఎముక క్యాన్సర్ అరుదు; కానీ తొందరగా గుర్తిస్తే చికిత్స తేలికవుతుంది. | Bone cancer is rare in children, but treatment is easier when it is found early. |
| ఆటల్లో దెబ్బ ఎముక క్యాన్సర్‌కు కారణం కాదు; దెబ్బ వల్ల అప్పటికే ఉన్న గడ్డ బయటపడుతుంది. | A knock during play does not cause bone cancer; it may only draw attention to a tumour that was already there. |
| ముక్క పరీక్ష వల్ల క్యాన్సర్ వ్యాపించదు. | A biopsy does not spread cancer. |
| చికిత్స తర్వాత చాలామంది పిల్లలు నడుస్తారు, పరుగెత్తుతారు, ఆడుకుంటారు. | After treatment, many children walk, run and play. |

**సారాంశం:** కొన్ని వారాలుగా తగ్గని, రాత్రి నిద్ర లేపే ఎముక నొప్పి, వాపు లేదా కుంటడం ఉంటే ఎక్స్-రే చేయించండి. "ఎదుగుదల నొప్పులు" అని వదిలేయకండి. ముక్క పరీక్ష చేయకుండా క్షయ మందులు మొదలుపెట్టకండి, ఎముకను గీయించకండి.

**In short:** Bone pain that lasts for weeks or wakes the child at night, with a swelling or limp, needs an X-ray. Do not dismiss it as growing pains. Do not start TB medicines or have the bone scraped before a biopsy.

**డాక్టర్ హరిత చిరమన** · Dr. Haritha Chiramana, MD, DM

C.R. Reddy Cancer Center, C.R. Reddy Superspeciality Hospital, Leela Mahal Road, Nellore · 0861 232 5344 · WhatsApp +91 79896 42272

ఈ కరపత్రం సాధారణ అవగాహన కోసం మాత్రమే; మీ వైద్యుల సలహాకు బదులు కాదు.

For general awareness only; it does not replace your doctor's advice.

drharitha.co.in/handouts/bone-pain-children-teenagers-telugu